RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 181 పేజీలు - 08 గురువారం 28 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం**

**ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్**



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 27:** వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన మిగతా2లో...

## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

**జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు**

**కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు**

**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి**

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 27:** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని మిగతా2లో...





## డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

**- ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్**

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 27:** బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఇటీవల కాంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో రెండు డిజిటల్ మోసాలు వెలుగులోకి వచ్చాయని సీపీ తెలిపారు. కాంచన్‌బాగ్‌లో ఆరుగురు వ్యక్తులు ఒక వ్యాపారితో బేరమాడి, రూ.5వేలు చెల్లించినట్లుగా చూపించే నకిలీ యాప్ స్క్రీన్‌ను చూపించి రూ.68వేల విలువైన పశువులతో ఉడాయించారని తెలిపారు.అదేవిధంగా, రాజేంద్రనగర్‌లో నలుగురు వ్యక్తులు రూ.48వేల విలువైన మేకలను కొనుగోలు మిగతా2లో...

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

**- వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు**



**తొలి అక్షరం/కాళేశ్వరం,మే 27 :** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్ఛరణలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాళేశ్వర క్షేత్రం మార్మోగుతోంది. ఈ నెల 21న ప్రారంభం అయిన పుష్కరాల్లో భక్తులు వివిధ ప్రాంతాల న ఉంచి వచ్చి నదీ స్నానం ఆరిస్తున్నారు. ఈ పుష్కర పుణ్య స్నానాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. హంపి మిగతా2లో...



## గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ఘర్షణ

**తొలి అక్షరం/హైదరాబాద్ మే 27:** హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. గాంధీ భవన్‌లో మంత్రులు అజహరుద్దీన్, పొన్నం ప్రభాకర్ ముందే కాంగ్రెస్ నేతలు చొక్కాలు పట్టుకొని ఘర్షణ పడ్డారు. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య ఈ గొడవ జరిగింది. ఉస్మాన్ అల్ హజ్రీ తోసేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడ్డారు. వీహెచ్‌ను కూడా తోసేందుకు యత్నించగా నేతలు అడ్డుకున్నారు. ఈక్రమంలో అజహరుద్దీన్ సమావేశం నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

## పంటల కొనుగోలు లేక దీనావస్థ

**● వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి ● బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి ● పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు**



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 27:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని మిగతా2లో...

## పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం

**● సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది ● టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే.. ● దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి ● మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం ● 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం ● మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ● ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం ● 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ● మహానాడు మోడల్ మారింది తప్ప..విధానం మారలే**

**● వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం ● మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు**



**తొలి అక్షరం/అమరావతి,మే 27 :** విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్‌ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ మిగతా2లో...

## కర్నాటకలో మారుతున్న సమీకరణాలు

**సిద్దరామయ్యను తప్పుకోవాలని అధిష్టానం సూచన**

**నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం**

**30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం**

**సిద్దరామయ్యను రాజ్యసభకు పంపాలని అధిష్టానం నిర్ణయం**



2లో

## పోలీస్ కస్టడీకి బండి భగీరథ్



2లో

**- సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు**

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించ లేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరై పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించి, పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురిం చి వివరించారు. అలాగే దేవాదాయ కమిషనర్ హనుమంతరావు హాజరై పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పుష్కరాల సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సకల ఐశ్వర్య ప్రాసస్థ్యం దుర్గ సూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. పండితులు వేద మంత్రాల నడుమ హోమ క్రతువులను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు.

ఆర్టీసీ సంస్థ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్‌ను చూసి మురిసిపో యిన భక్తులు సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. సరస్వతి పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత, శివుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పిల్లలు ఆడు కోవడానికి ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పిల్లాపాపలతో వచ్చిన భక్తులు ఆహ్లాదాన్ని పొందుతున్నారు. అలాగే అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మంగళ, గురువారాల్లో కాల సర్ప దోశ పూజలు నిర్వహించడం ఆనవాయితీ. పుష్కరాల నేపథ్యంలో ఆ పూజలను తాత్కలికంగా నిలిపివేశారు. పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ముక్తీశ్వరుడిని దర్శించుకుని వెళ్లారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వ హించడం ఇక్కడ ప్రత్యేకత. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కల్యాణాన్ని నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు.

# పంటల కొనుగోలు లేక దీనావస్థ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవు తోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయి లోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు.కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తు న్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో



కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజా స్వామ్యం కోసం టీడీపీ నిలిచిందని అంటూ వివరిం చారు. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి.. నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం. ఇది చూసే నా చిన్నప్పుడు ఇష్టంగా నడిపిన రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా రాష్ట్రానికి వచ్చింది. 1875 ప్రాంతాల్లో మహానాడు హైబ్రిడ్ సమావేశం జరుగుతోంది. ఏ తీర్మానానికి ఎంతమంది ఆమోదం తెలిపారో రియల్ టైంలో వస్తున్నాయి. బెస్ట్ టెక్నాలజీ ప్లస్‌ని ఇక్కడికి తెస్తామని యువతకు విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం పేర్కొన్నారు.

# పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

(మొదటి పేజీ తరువాయి)

ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

చేసి, నకిలీ పేమెంట్ యాప్‌తో బురిడీ కొట్టించారన్నారు. ఖాతాలో డబ్బు జమ కాలేదని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, మేకలు, గొర్రెల అమ్మకందారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను అప్పగించే ముందు, మీ బ్యాంకింగ్ ఖాతాలో బ్యాలెన్స్ నిర్ధారించుకోవాలన్నారు. ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే డయల్ 100కు కాల్ చేసి పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# కర్నాటకలో మారుతున్న సమీకరణాలు



తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 27 :కర్నాటకం క్లైమాక్స్‌కు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం.

# పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

- సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు

తొలి అక్షరం/హైదరాబాద్,మే 27: పోక్స్ కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్ల తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథపై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బండి భగీరథ్ నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని.. వారం రోజుల పాటు అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పోలీసులు స్పష్టం చేశారు. కానీ కోర్టు మాత్రం భగీరథ్‌ను మూడు రోజుల వరకే పోలీసుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

# ప్రధాని మోదీని కలిసిన తమిళనాడు సీఎం విజయ్.. 12 ఏళ్ల తర్వాత మోదీతో భేటీ



తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 27 : తమిళనాడు సీఎం పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా విజయ్ ప్రధాని మోదీని కలిశారు. న్యూఢిల్లీలోని సేవా తీర్థ్‌లో బుధవారం ప్రధాని మోదీతో సీఎం జోసెఫ్ విజయ్ భేటీ అయ్యారు. గతంలో 12 ఏళ్లక్రితం మోదీని విజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కానీ, ఈసారి విజయ్ సీఎం హోదాలో ప్రధానిని కలవడం విశేషం.మోదీ, విజయ్ ఈరోజు దాదాపు 25 నిమిషాలపాటు భేటీ అయినట్లు తెలుస్తోంది. మోదీతో భేటీ అనంతరం విజయ్.. న్యూఢిల్లీలోని తమిళనాడు హౌజ్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయనకు అధికారిక స్వాగతం లభించింది. ఇది సీఎం హోదాలో విజయ్ మొదటి ఢిల్లీ పర్యటన. అక్కడ అధికారికంగా పర్యటిస్తున్న విజయ్ మొదటి పర్యటన కాబట్టి కేంద్రంలోని కీలక నేతలతో మర్యాదపూర్వకంగా భేటీ కానున్నారు. తాజా సమాచారం ప్రకారం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ కానున్నారు.తమిళనాడుకు సంబంధించి కొన్ని అభ్యర్థనల్ని కూడా విజయ్.. ప్రధాని, కేంద్ర మంత్రులకు సమర్పించే అవకాశం ఉంది. అలాగే, తమిళనాడులో టీవీకే కూటమి ప్రభుత్వ ఏర్పాటులో సహకరించిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించి.. ఆ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలతో కూడా భేటీ కానున్నారు. ఢిల్లీలోని జన్‌పథ్‌లో వీరితో సమావేశమయ్యే అవకాశం ఉంది.

# పర్మిషన్ లేని పల్లవి మోడల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు**

**ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి**

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్**




**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** రామన్నపేట మండలంలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా సీబీఎస్సీ అంటూ ప్రచారం చేస్తున్న పల్లవి మోడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ అన్నారు, పర్మిషన్ లేని పల్లవి మోడల్ స్కూల్ ని తక్షణమే గుర్తింపు రద్దు చేయాలని రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి (ఎంఈఓ ) వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పర్మిషన్ లేని ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయి పాఠశాలలు ఇంటర్నేషనల్ సీబీఎస్ ఐసిఎస్సి రకాల పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేయడం వల్ల మధ్యతరగతి మరియు పేద కుటుంబాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతి విద్యా సంస్థ ఫీజు వివరాలను పారదర్శకంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలని మండల విద్యాధికారి పర్మిషన్ లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు వ్యవహరిస్తున్న తీర్పు సరికాదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు పెద్ద అక్షిత మండల నాయకులు భూక్య సంతోష్ మామిడి నవీన్ ఏటేల్లి నిషితేజ తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ నాయకుడు మోదుగు మనోహర్ రెడ్డి పై దాడి



**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** నకిరేకల్ మండలం టిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటికల్ గ్రామ వాస్తవ్యుడు మోదుగు మనోహర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసినారు. మోదుగు మనోహర్ రెడ్డి పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తనకు రక్షణ కల్పించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులపై వివిధ రకాల కుంటి సాకులతో దాడి చేయడం ఎంతవరకు కరెక్ట్ అని గతంలో మా తోటి టిఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో అన్ని రకాల సేవా కార్యక్రమాలు చేయించుకొని నేడు దాడి చేయించడం చాలా అవివేకమని ప్రభుత్వం న్యాయపరంగా విచారణ జరిపి తనపై దాడి చేసిన వారిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి వారికి తగిన శిక్ష వేయాలని . తనకు ప్రభుత్వం పరంగా రక్షణ కల్పించాలని తెలిపినారు.

# నేలమట్టమైన ఇండ్లను పరిశీలిస్తున్న రామన్నపేట ఆర్ఐ శోభ



**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** రామన్నపేట మండలం ఉత్త టూరు గ్రామంలో మంగళవారం కురిసిన వర్షానికి ఈదురు గాలులకు గ్రామంలో ఉయ్యాల. యాదమ్మ జట్టి .వెంకన్న పొనుగోటి. రజిత ఏనుగు .మాధవరెడ్డి తదితరులఇండ్లు నేలమట్టమైనాయి. అట్టి విషయాన్ని తెలుసుకున్న రామన్నపేట ఆర్ఐ శోభ గ్రామంలో పర్యటించి నేలమట్టమైన ఇండ్లను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా నివేదిక అందిస్తానని నష్టపరిహారం వచ్చే విధంగా న్యాయం చేస్తానని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోళ్ల .రామకృష్ణ జిపిఓ. నరసింహ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

**వారం రోజుల్లోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి**

**జాయింట్ కలెక్టర్ వినతి పత్రం అందించిన రైతు సంఘం**



**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** రామన్నపేట మండల వ్యాప్తంగా మండకోడీగా జరుగుతున్న దాన్యం కొనుగోలును వేగవంతం చేసి వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు సమీక్ష సందర్భంగా రామన్నపేటకు వచ్చిన రెవిన్యూ జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డికి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించి సమస్యను విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రమణ పేట మండలంలో సుమారుగా 3 లక్షల క్వింటాళ్ల ధాన్యం నిల్వ ఉన్నదని రోహిణి కార్తె ప్రారంభం కావడంతో ఇప్పటికే దున్నకాలు ప్రారంభించారని గత రెండు నెలలుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందకోడిగా సాగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తాలు,తరుగుడు పేరుతో రైస్ మిల్లర్లు కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలను వేగవంతం చేసి ప్రతి ఐకెపి సెంటర్కు ఐదు లారీలను అందుబాటులో ఉంచి గోదాంలో సన్నద్ధం చేయాలని అన్నారు. ఇప్పటికే ఈదురుగాలలో వర్షాలు వస్తున్నాడు తో దాన్యం తడిసి మొలకెత్తే ప్రభావం ఉందని వెంటనే అధికారులు స్పందించాలని లేనిపక్షంలో రైతులు తీవ్ర ఆందోళన నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి గన్నెబోయిన విజయభాస్కర్,వ్యకాస మండల అధ్యక్షులు మేడి ముకుంద, నాగటి లక్ష్మణ్, మార్త భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన ఎద్దుకు పంచనామా

**• నిర్వహించిన డాక్టర్ ఇందిరా అసిస్టెంట్ డైరెక్టర్ రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** రామన్నపేట మండలం జనం పల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల పిడుగుల వర్షానికి పోషబోయిన ఎర్రయ్య ఎద్దు పిడుగు పడి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రామన్నపేట వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఇందిరా తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి చనిపోయిన ఎద్దుకు పంచనామా నిర్వహించినారు. అనంతరం మాట్లాడుతూ ఎద్దు సుమారుగా ఆరు సంవత్సరాలు ఉంటుందని తెలిపినారు ప్రభుత్వానికి తమ పంచనామ నివేదిక పిడుగుపాటుతో ఎద్దు చనిపోయినదని తెలుపుతామని సంబంధిత రైతుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా రెవెన్యూ అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గోగు. వెంకన్న మేడ బోయిన. కృష్ణ పోష బోయిన. నరసింహ పోష బోయిన.ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన గర్దాస్ విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సుమారు ఆరు వేలకు పైగా తూకం వేసిన ధాన్యపు బస్తాలు ఉన్నాయని కొనుగోలు నిలిపివేయడంతో అక్కడ రైతులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సర్పంచ్ కి వారి ఆవేదన ను తెలియచేశారు లారీలు రావడం లేదని ఎవరికీ ఫోన్ చేసిన ఎలాంటి ప్రయోజనం లేదని అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు తమ ఆవేదనని వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు విన్న సర్పంచ్ గర్దాస్ విక్రమ్ వెంటనే, స్థానిక రైతులతో కలిసి విద్య ఆగ్రో మిల్లులోకి వెళ్లి నిర్వాహకులతో గ్రామ రైతులు పడుతున్న ఆవేదన తెలియచేసి ఐకేపీ, ప్యాక్స్ కేంద్రాలలో తూకం వేసి ఉన్న ధాన్యపు బస్థాలను దిగుమతి చేసుకోవడానికి లారీలను పంపించి ధాన్యపు బస్థాలను వేగంగా దిగుమతి చేసుకోవాలని మిల్లర్ లతో అధికారులతో చర్చించి రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేత



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 27:** నర్సింహులపేట మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన బూరుగడ్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు వారి కుటుంబాన్ని వెళ్లి పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా టీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుదుర్ల నాగరాజు, బట్టుపల్లి నాగార్జున్, తోకల నవీన్, ఎడ్ల ఎలేందర్ రెడ్డి, గంగాధరీ రవీందర్ , వెంకటేష్, వేణు, ఎల్లయ్యా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు తవ్వారు.. ప్యాచ్ వర్క్ మరిచారు..!

**తొలి అక్షరం/అంబర్ పేట మే 27:** ఫీవర్ ఆసుపత్రి చౌరస్తాలో ప్రధాన రహదారిని తవ్వి మరమ్మతులు చేసిన అధికారులు, తిరిగి ప్యాచ్ వర్క్ చేయడం మరిచారు. దీంతో వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై కంకర తేలడంతో ద్విచక్ర వాహనదారులు స్కిడ్ అయి కిందపడుతున్నారని సామాజిక కార్యకర్త బంటు సురేందర్ తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.




# చిన్నారిని ఆశీర్వదించిన ధైద రవీందర్

**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** కేతపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన చందుపట్ల నాగేష్ అశ్వినీ ల కుమార్తె మొదటి పుట్టినరోజు సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించిన.ధైద రవీందర్ లితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఈదుడు గాలులకు నేలమట్టమైన నిమ్మ తోటలను పరిశీలిస్తున్న ఆర్టికల్చర్ హెచ్ ఓ కవిత



**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామంలో మంగళవారం రోజు కురిసిన భారీ వర్షానికి ఉరుములకు మెరుపులకు ఈదురు గాలులకు 55 మంది రైతుల నిమ్మ తోట నేలమట్టమైన విషయాన్ని తెలుసుకున్న ఆర్టికల్చర్ హెచ్ ఓ కవితసంఘటన స్థలానికి చేరుకొని ఆ రైతుల యొక్క నిమ్మ తోటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా రెవెన్యూ అధికారులకు నివేదిక అందిస్తానని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోళ్ల రామకృష్ణ గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**• తోపనపల్లి సర్పంచ్ చాగంటి మమత- తిరుమల్**




**తొలి అక్షరం/నెక్కొండ మే 27:** వరంగల్ జిల్లాశనెక్కొండ మండలంలోని తోపనపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ గారుకాలనీలో మంజూరైన సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ చాగంటి మమత తిరుమల్ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా రాజ కాలనీ వంటి ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు వెచ్చించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాషబోయిన నగేష్ అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు చాగంటి నారాయణ, మునిగే ఎల్లయ్య, ఎండి మైబు, తోకల కరయ్య, వగ్రే మల్లేష్, కోరడగంటి వెంకన్న, బండి వెంకటేష్, భాషబోయిన వెంకన్న, తోకల శరత్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చరాదు

**• మండల వ్యవసాయ అధికారి ఏ నాగరాజు**

**తొలి అక్షరం/నెక్కొండ మే 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి వ్యవసాయ కమీషనర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రస్తుతం మొక్కజొన్న, వరి కోతల సీజన్ ముగుస్తున్న తరుణంలో చాలా గ్రామాల్లో రైతులు పంట మోడులను (స్టబుల్స్) పొలాల్లోనే విచక్షణారహితంగా తగులబెడుతున్నారని, ఈ పద్ధతి పర్యావరణానికే కాకుండా మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తోందని తెలిపారు, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే దట్టమైన పొగ రహదారులపై కమ్ముకుని, వాహనదారులకు దారి కనిపించక (మసకబారి) తీవ్ర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, గ్రామాల్లోని చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిప్పు పెట్టడం వల్ల భూమిలోని



వానపాములు, మేలు చేసే సూక్ష్మజీవులు మరణించి భూసారం శాశ్వతంగా దెబ్బతింటుందని తెలిపారు. పంట వ్యర్థాలను కాలుస్తూ ఆకస్మాత్తుగా మంటలు అంటుకొని రైతులు మరణించిన సంఘటనలు ఉన్నాయి మరియు ఇతర రైతుల ఆయిల్ పామ్ పంటలు, జామాయిల్, మామిడి వంటి ఇతర తోటలు మరియు డ్రిప్ పరికరాలు, మోటార్లు మంటల్లో కాలిపోతున్నాయి, ఇతర రైతులకు నష్టం కలుగుతుంది. పంట వ్యర్థాలను తగులబెట్టడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టాల ప్రకారం భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు ఉంటాయని వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ( ఎన్జీటీ) నిబంధనల ప్రకారం భూ విస్తీర్ణాన్ని బట్టి 2 ఎకరాల లోపు వారికి 2,500, 2 నుండి 5 ఎకరాల వరకు ₹5,000, మరియు 5 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే ప్రతిసారీ 15,000 పర్యావరణ జరిమానా విధిస్తారు. దీనితో పాటు వాయు కాలుష్య నియంత్రణ చట్టం-1981 (సెక్షన్ 19, 37, 39) కింద గాలిని కలుషితం చేసినందుకు 3 నెలల వరకు జైలు శిక్ష లేదా 10,000 జరిమానా విధిస్తారు. అలాగే, ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి, రహదారి భద్రతకు ముప్పు తలపెట్టినందుకు భారతీయ న్యాయ సంహిత-2023 (BNS సెక్షన్ 223, 274) ప్రకారం 1 నుండి 6 నెలల వరకు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇకపై ఏ గ్రామంలోనైనా రైతు పొలాల్లో పంట వ్యర్థాలను తగులబెడితే చట్టపరిదిలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# భద్రాచలంలో చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 27:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన మల్లంపాటి సంజీవరెడ్డి వారి మనుమరాలు మోక్షిత రెడ్డికి చీర కట్టుట ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన టిపిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, వజ్రాల శేఖర్ రెడ్డి,వజ్రాల వెంకట్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నరసింహారెడ్డి, చల్లా వెంకటరెడ్డి,బండి భాస్కర్ రెడ్డి,మువ్వా వెంకటేశ్వర్ రెడ్డి ,బత్తుల సుబ్బారెడ్డి,మిన్న కంటి నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం ఆనందంగా ఉండాలి.. పెళ్లిళ్ల బాధ్యతలతో కాదు

**బాల్య వివాహాలను నిరోధిద్దాం...పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వుదాం....**

**బంగారు భవిష్యత్తును నిర్మిద్దాం**

**26వ వార్డు మరియు 8వ వార్డు అంగన్వాడి స్కూల్ లో బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కార్యక్రమం**

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 27:** బాల్య వివాహాలకు నిర్మూలనకు, బాలికల భవిష్యత్తుకు అండగా ఉండాలని, సమాజ అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, పిల్లల చేతుల్లో పుస్తకాలు ఉండాలి గానీ, చిన్న వయసులో పెళ్లి బంధాలు కాదని 8వ వార్డ్ కౌన్సిలర్ సుధీర్, 26వ వార్డు కౌన్సిలర్ ఎస్సీ శివ అన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 8వ వార్డు కౌన్సిలర్ సుధీర్ 26వ వార్డు



కౌన్సిలర్ ఎస్సీ శివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చిన్నారుల కలలను, విద్యను, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ప్రతి అమ్మాయి అబ్బాయి తమ లక్ష్యాలను సాధించే వరకు వారికి అందరం అండగా నిలవాలి. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అంగన్వాడి సిబ్బంది మరియు ఆశా వర్కర్స్ ఏడబ్ల్యుడబ్ల్యు సూపర్వైజర్ వెంకటమ్మ, ఏడబ్ల్యుడబ్ల్యు పద్మ, సుగుణ్, శ్రీవిద్య, కవిత, రమాదేవి ఆశాలు మాధవి, మంజుల, పద్మ, స్వరూప, ఆనందవల్లి, అన్నపూర్ణలు పాల్గొన్నారు.

# మేధావుల నోరు నొక్కడం అహంకారం

**• ప్రొఫెసర్ నాగేశ్వర్' ఉదంతంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 27:** తమ ప్రభుత్వంపై విమర్శలు చేయకూడదని, భిన్నమైన అభిప్రాయాలు చెప్పకూడదనే అహంకారంతో మేధావుల నోరు నొక్కేందుకు ఆంధ్రప్రదేశ్ అధికార పక్ష నాయకులు, పోలీసులు ప్రయత్నించడం అప్రజాస్వామికమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ పై అక్రమంగా కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారని వారు విమర్శించారు. ఏపీ పోలీసులు చేస్తున్న ఈ అక్రమ అరెస్ట్ ప్రయత్నాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ వెంటనే జోక్యం చేసుకుని నాగేశ్వర్ కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ విశ్లేషకులు సమాజంలో జరిగే పరిణామాలను, తమకు ఉన్న సమాచారాన్ని బట్టి విశ్లేషించడం, ప్రజా బాహుళ్యంలో చర్చలు చేయడం సహజమైన విషయమని తెలిపారు. మేధావులు, విశ్లేషకులు ప్రజా సమస్యలపై మాట్లాడితే, ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు వాటిని అర్థం చేసుకుని, లోపాలను సరిదిద్దుకునే వైఖరితో వ్యవహరించాలని సూచించారు. అలా కాకుండా అక్రమంగా అరెస్టులకు దిగడం రాజ్యాంగ విరుద్ధమని తప్పుపట్టారు. తప్పుడు కేసులు పెట్టి, జైళ్లకు పంపిస్తామంటూ భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకైన నాగేశ్వర్ ను అరెస్ట్ చేస్తే జరిగే పరిణామలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పేదలకు సొంతింటి కలనిజం చేస్తున్న ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం

**- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**తొలి అక్షరం/నెక్కొండ మే 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పనికిరా గ్రామంలో పేదలకు గృహాలు నిర్మించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన చెరుకు రాజుసునీత ల నూతన గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజమైన పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందన్నారు. గ్రామం, మండలం, జిల్లా స్థాయిలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా గృహాలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి నాయకత్వంలో సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. పనికర గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. బస్టాండ్ నుండి ఎరుకలవాడ



వరకు త్వరలో సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని, గ్రామంలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామస్తులు రామాలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు చేసి ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిర్మల్ చౌహాన్, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, ఆవుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కొల లక్ష్మణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాకయ్య, ఉపసర్పంచ్ కొత్త రవీందర్ రెడ్డి, దేసూ కుమారస్వామి గన్నేపల్లి రాంరెడ్డి, రామసహాయం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఆర్ఈజీఎస్ పైసలు దాదాపు 50 లక్షలు స్వాహా....




**తొలి అక్షరం/నెక్కొండ మే 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చంద్రుగొండ లో మునగ తోటల సాగు పేరుతో ఉపాధిహామీ పథకం నిధుల దుర్వినియోగం చేసారని గ్రామస్థులు ఎంపీడీఓ కి ఫిర్యాదు చేయగా, సి ఆర్ డి ఏ పీడీ నాగపద్మజ ఎంపీడీఓ లావణ్య భూములను పరిశీలించగ 40 మంది రైతులకు ఒక్కొక్కరికి 1 లక్ష నుండి 150000 ల రూపాయల మునుగా తోట పేరుతో సాంక్షన్ తీసుకొని ఒక మొక్క కూడా నాటకుండా ఇప్పటికే సగం పేమెంట్ డ్రా చేసిన అధికారులతో కుమ్మకై కాంగ్రెస్ నాయకులు,అధికారులు భూములు పరిశీలించగా 40 మంది రైతులలో కేవలం 4 రైతుల భూములలో మొక్కలు ఉన్నట్టు,మిగతా 36 మంది రైతులలో మొలక గూడా లేనట్టు గుర్తించారు. దీనిపై వారు మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు తెలిపారు.గ్రామ రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉన్నది ఒక్క ఉపాదే గౌడ కులస్తుల జీవనోపాధిపై కన్నెర్ర

**- లింగగిరి గౌడ కుల సంఘం అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్**

**తొలి అక్షరం/చెన్నారావు పేట మే 27:** వరంగల్ జిల్లా చిన్నరావుపేట మండలం పరిధిలోని ఎక్స్ రోడ్డు లింగగిరి లో తాటి వనం దగ్గం , గౌడ కులస్తుల జీవనోపాధిపై కన్నెర్రతో కళ్ళు పారే తాటి చెట్ల వనంలో కావాలనే గౌడ కులస్తుల పొట్టపై కొడుతున్న కడగండ్ల పెద్ద యాకయ్య అనే వ్యక్తి సుమారు 20 తాటిచెట్లను కావాలని తగలపెట్టాడు. కావున గౌడ కులస్థుల జీవన ఉపాధి కోల్పోవడం జరిగింది. ఈ దుశ్చర్యపై ప్రభుత్వం ఎక్స్చేంజ్ అధికారులు గౌడ కులస్తుల జీవనోపాధిపై దెబ్బతీస్తున్న కడగండ్ల యాకయ్య మీద అధికారులు చర్య తీసుకోవాలని, గౌడ



కులస్థులు కోరుకుంటున్నారు. ఈ ఆవేదన వ్యక్తం చేసిన లింగగిరి గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్, అమీనాబాద్ సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్, ఉప అధ్యక్షులు బూర్గు శ్రీనివాస్,బూడిద చిన్న వెంకన్న,డైరెక్టర్లు గంగాపురపు వేంకటనర్సు, అంబాల కుమారస్వామి, సాట్ల నవీన్,సప్పిడి సాగర్,గట్టు వెంకటేష్, ఈరసరుపు ఎల్లగౌడ్, శోభన్, తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

# పెట్రోలు ధరలు కాదు.. ధాన్యం మద్దతు ధర పెంచండి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఆగ్రహం..**

**సామాన్యుల సహనాన్ని పరీక్షిస్తూ**

**ఇక్కడ మొసలి కన్నీరు కారుస్తారా..?**

**ధాన్యం మద్దతు ధరకు కేంద్రం ఎందుకు సహకరించదు..**

**తడిసిన ధాన్యం కూడా మార్కెట్ కొనుగోలు చేస్తుంది..**

**షాద్ నగర్ మార్కెట్ అభివృద్ధికి రూ.3.89 కోట్లు: ఎమ్మెల్యే**

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 27:** పెట్రోల్ ధరలు పెంచే సామాన్యుల నడ్డి విరిచారు.. సిలిండర్ల ధర పెంచి బడుగు జీవుల బతుకు భారంగా మార్చారు.. ఇప్పుడు బిజెపి నాయకులు ధాన్యం తడిసిపోయిందంటూ మార్కెట్ కు వచ్చి మొసలి కన్నీరు కార్చడం, రాజకీయాలు చేయడం హాస్యాస్పదమని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో ప్రస్తుత పరిస్థితులను అధికారులు పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడగా తడిసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసినట్లు వాళ్లు




ఎమ్మెల్యేకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం పలువురు రైతులు కొనుగోలుదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కోసం ఎప్పటి నుంచి అడుగుతున్నా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని, ధాన్యం కొనుగోలుకు కేంద్రం సహకరించడం లేదని, ఇక్కడ



నాయకులు మాత్రం డ్రామాలు ఆడడం మొదలు పెడుతున్నారని, ఈ నాటకాలు ప్రజలకు అర్థం అయ్యాయని ధ్వజమెత్తారు. పెట్రోలు ధరలు ఇప్పటికి నాలుగు సార్లు పెంచారని, అదే మద్దతు ధర పెంచి ఉంటే బాగుండేది అని హితవు పలికారు. మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని కూడా పాతదర కంటే ఎక్కువగా కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. రైతులు అరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా మార్కెట్లో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి పాలకమండలితోను, మార్కెట్ కార్యదర్శి తోను ఆయన సమీక్ష నిర్వహించారు. ధాన్యం అమ్మకాలు కొనసాగుతున్నంతకాలం పాలకమండలి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. మార్కెట్లో రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు రూ. 3. 89 కోట్లతో సీసీ ప్లాట్ ఫాం లు, షెడ్ల నిర్మాణం వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పనులను త్వరితంగా చేపట్టాలని మార్కెట్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో ఫోన్ ద్వారా ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, సురేష్ గౌడ్, భరత్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, మార్కెట్ కార్యదర్శి ఎన్. శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు జితేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, రామచంద్రయ్య ,చందు నాయక్, నర్సింలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కుమారులు







**● దరిపల్లి అనంత రాములు**

**సేవలు మరువలేనివి**

**తొలి అక్షరం/రామన్నపేట మే 27:** భువనగిరి జిల్లా కేంద్రంలో ఒక సామాజిక కార్యకర్తగా ఒక విద్యావేత్తగా బోనగిరి పట్టణ ప్రాంత ప్రజలకు సంబంధిత జిల్లా ప్రజలకు ఖమ్మం జిల్లా ప్రజలకు పాల్వంచ నియోజకవర్గ ప్రజలకు ఒక విద్యావేత్తగా ఒక సామాజిక కార్యకర్తగా దరిపల్లి.

అనంత రాములు ఒక గుర్తింపు కలిగిన వ్యక్తి లక్షల మంది విద్యార్థులను తన యొక్క విద్యాసంస్థల ద్వారా ఈ ప్రపంచానికి పరిచయం చేసిన ఒక గొప్ప వ్యక్తి నేడు అతని ఐదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారులైన దరిపెల్లి నవీన్ కుమార్ ప్రవీణ్ కుమార్ కిరణ్ కుమార్ కుమార్ వారి తండ్రి యొక్క సేవలను గుర్తుకు చేస్తూ తమ తండ్రి యొక్క గొప్పతనాన్ని మానవతా హృదయాన్ని వారి కుటుంబ సభ్యులకు గుర్తుకు చేసుకుంటూ అనాధా శ్రమంలో వృద్ధాశ్రమం లో ఆయన యొక్క పేరు మీద మంచి కార్యక్రమాలు చేయడం ఆనందకరమైన విష యమని వారి కుమారులు కుమార్తె కుటుంబ సభ్యులు తెలిపినారు

# ఏకో టౌన్ వద్దు ఇండస్ట్రియల్ పార్కే కావాలి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి ఎకో పార్క్ ప్రతిపాదన విరమించుకోవాలి కోరిన ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 27:** షాద్ నగర్ నియోజకవర్గంలోని సిద్దాపూర్ గ్రామంలో ఎకో టోన్ ను ఏర్పాటు చేయవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గారిని కలిసి కోరారు. సిద్దాపూర్ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఎకో టోన్ ప్రతిపాదనకు పూర్తిగా వ్యతిరేకం అని తెలిపారు. మా ప్రజలు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పడితే ఇక్కడి ప్రజలకు ఉపాధి దొరుకుతుందని భూములు ఇచ్చారు.కానీ ఎకో టౌన్ లాంటి ప్రతిపాదన తెచ్చి మా ప్రాంతాలలో పర్యావరణ సమస్యలను కొని తెచ్చుకోవడానికి సిద్ధంగా లేమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...సిద్దాపూర్ లో ఏకో టౌన్ ప్రతిపాదన వద్దని కోరుతున్నందున ముఖ్యమంత్రి గారికి నివేదిస్తానని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# ట్రిపుల్ రైడింగ్‌పై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

**- ఒక్కరోజే 1093 కేసులు**

**- రూ.3 లక్షల జరిమానా**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే27:** ద్విచక్ర వాహనాలపై నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు ప్రయాణిస్తూ (ట్రిపుల్ రైడింగ్) తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్న వాహనదారులపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.రోడ్డు భద్రతా నివారణ చర్యల్లో భాగంగా బుధవారం కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ జోన్-1, జోన్-2 లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీసీపీ పర్యవేక్షణలో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు,ఎస్సై లు,ట్రాఫిక్ సిబ్బంది ఈ స్పెషల్ డ్రైవ్‌లో చురుగ్గా పాల్గొన్నారు.నిరంతరం రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలు, మార్కెట్ ఏరియాలు,ట్రాఫిక్ కారిడార్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించి తనిఖీలు చేపట్టారు.**భారీగా జరిమానాలు:** ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్‌కు పాల్పడిన వారిపై మొత్తం 1,093 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉల్లంఘనదారులకు రూ. 13,09,200 ల భారీ జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ మాట్లాడుతూ..ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం వల్ల వాహన నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.ఇది రైడర్లకే కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా తీవ్ర ముప్పు కలిగిస్తుందన్నారు. మోటార్ సైకిలిస్టులు ఖచ్చితంగా నిబంధనల ప్రకారం నిర్దేశిత సీటింగ్ సామర్థ్యాన్ని మాత్రమే పాటించాలని, రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. కమిషనరేట్ పరిధిలో రోడ్లను సురక్షితంగా మార్చేందుకు,వాహనదారుల్లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

**Malkajgiri Commissionerate**
**Special Drive Cases on Triple Riding, Dangerous Driving**
**Dt: 27.05.2026**

| S.No | Police station | Contact | | Non- Contact | | Total | |
|---|---|---|---|---|---|---|---|
| | | Cases | Amount | Cases | Amount | Cases | Amount |
| 1 | Malkajgiri Tr PS | 39 | 46800 | 27 | 32400 | 66 | 79200 |
| 2 | Gopalpuram Tr PS | 49 | 58800 | 58 | 69600 | 107 | 128400 |
| 3 | Jawaharnagar Tr PS | 55 | 66000 | 46 | 55200 | 101 | 121200 |
| 4 | Trimulgherry Tr PS | 76 | 90000 | 31 | 37200 | 107 | 127200 |
| 5 | Alwal Tr PS | 78 | 93600 | 43 | 51600 | 121 | 145200 |
| 6 | Begumpet Tr PS | 83 | 98400 | 61 | 73200 | 144 | 171600 |
| **Zone- I** | | **380** | **453600** | **266** | **319200** | **646** | **772800** |
| 1 | LB Nagar Tr PS | 52 | 62400 | 25 | 30000 | 77 | 92400 |
| 2 | Vanasthalipuram Tr PS | 66 | 79200 | 63 | 75600 | 129 | 154800 |
| 3 | Uppal Tr PS | 55 | 66000 | 30 | 36000 | 85 | 102000 |
| 4 | Kushaiguda Tr PS | 37 | 44400 | 37 | 44400 | 74 | 88800 |
| 5 | Ghatkesar Tr PS | 43 | 51600 | 39 | 46800 | 82 | 98400 |
| **Zone- II** | | **253** | **303600** | **194** | **232800** | **447** | **536400** |
| **Total** | | **633** | **757200** | **460** | **552000** | **1093** | **1309200** |

Section:
Triple Riding, Dangerous Driving (S 128/177, 184).



# షాద్ నగర్ డిపోకు నూతనంగా 8 సిటీ బస్సులు మంజూరు

**● బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 27:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బస్టాండ్ ఆవరణ లో నూతనంగా షాద్ నగర్ డిపోకు మంజూరైన 8 సిటీ బస్సులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు మార్గానికి ఆర్టీసీ సర్వీసులు సేవలు అందేలా చేయడమే లక్ష్యంగా ఉన్నామని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు వెళ్లి వచ్చేలా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్టీసీ డీఎం ఉష ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ రాజు నాయక్, దిలీప్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, మురళీమోహన్ (అప్పి), కో ఆప్షన్ సభ్యురాలు ఉషారాణి, ముబారక్ అలీ ఖాన్, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి అంబటి ప్రభాకర్, శ్రీశైలం గౌడ్, చందు నాయక్, మహమ్మద్ ఇబ్రహీం, కరుణాకర్, నాగమణి, మంజుల, మంగ అశోక్, రవితేజ, నీ రటి వాసు, షఫీద్దిన్, జాంగరీ రవి, జగదీష్ మహమూద్ , శంకర్, తుపాకుల శేఖర్, బాబు నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాల్సిందే !

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలతో దేశ ఆర్థిక వ్యవస్థకు సావాల్‌గా మారింది. అలాగే దేశంలో అలజడులకు కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు తోడు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారి కారణంగా పలు రాష్ట్రాలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నాయి. దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. ఓటర్లుగా ఉన్న విదేశీయులను మొన్నటి ఎన్నికలకు ముందు సర్ ప్రక్రియలో లక్షల్లో తొలగించారు. దీనిపై నాటి సిఎం మమతా బెనర్జీ నానాయాగీ చేశారు. అసలు ఎంతమంది ఉన్నారన్నదానికి లెక్కాపత్రం లేనంతగా ఇక్కడ అక్రమ వలసదారులు చేరిపోయారు. అమెరికాలో ట్రంప్ వచ్చాక నిర్దాక్షిణ్యంగా అక్రమ వలసదారులను తన్‌ఇన తరిమేశారు. ప్రపంచ దేశాలు నిరసనలు వ్యక్తం చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. ఇది ఓ హెచ్చరికగా అన చర్యలు నిలిచాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి చర్యలను కఠినంగానే తీసుకోక తప్పదు. ఈ క్రమంలో బెంగాల్లో అక్రమవలసదారులపై ప్రభుత్వం కోరడా ఝుళిపించింది. ఇకపోతే అక్రమ వలసతకు చెక్ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అక్రమ వలసలు, చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశంలో జరుగుతున్న అసహజ జనాభా మార్పులపై అధ్యయనానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్య భారతదేశ సార్వభౌమత్వా నికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు పెనుసవాలుగా మారడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది స్వాతంత్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నవోలేకర్ అధ్యక్షత వహించే కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, జనగణన కమిషనర్ సభ్యులుగా ఉంటారని, హోంశాఖ సంయుక్త కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని 'ఎక్స్'లో చేసిన పోస్టులో షా పేర్కొన్నారు. అక్రమ వలసలు, సరిహద్దుల్లో చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులతో పాటు మత, సామాజికవర్గాల వారీగా అసాధారణ జనాభా మార్పుల సరళిని ఈ కమిటీ సమగ్రంగా విశ్లేషిస్తుందని తెలిపారు. ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా తెలిపారు. ఇదిలా వుంటే బెంగాల్లో అక్రంగా తిష్టవేసిన వారు ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరారు. మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడ్డవారు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు పొంది, స్థానికులనే సవాల్ చేసే స్థాయికి చేరారు. ఈ క్రమంలో కొత్తగా అధికారం చేపట్టిన సువేందు అధికారి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ వసలదారులను తరిమేసే పనులు చేపట్టింది. కొంచెం కఠినంగానే హెచ్చరించింది. తన్ని తరిమేసే వరకు ఆగకుండా పారిపోవాలని హెచ్చరించింది. ఈ క్రమంలో సరిహద్దులకు బంగ్లా అక్రమచొరబాటుదార్లు చేరుకుంటున్న దృశ్యాలు చూస్తున్నాం. దీనిని బట్టి ఎంతగా ఇక్కడ తిష్టవేశారో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరుగుతున్న క్రమంలోనే బెంగాల్లో కొత్త ప్రభుత్వం కఠిన చర్యలు ఇప్పుడు అక్కడ అక్రమవసలదారుల గుండెల్లో దడపుట్టిస్తోంది. తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనేలోపే రాష్ట్రం విడిచి పారిపోవాలని చొరబాటుదారులను సీఎం సువేందు అధికారి తీవ్రంగా హెచ్చరించారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, వారిని తీసుకెళ్లడం ఆ దేశ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైలుకు పంపవద్దని కూడా పోలీసులను ఆదేశించారు. అసలు మనం వారికి ఆశ్రయం ఎందుకివ్వాలి? వారికోసం మన దేశ వనరులను ఎందుకు వృథా చేసుకోవాలి? ఈ చొరబాటుదారులేమైనా మన అల్లుళ్లా?' అని సువేందు ప్రశ్నించారు. గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి నినాదంతో రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ పౌరులను వెనక్కి పంపడానికి బెంగాల్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హాకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్‌ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అక్రమ వలసదారులపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడి.. చట్ట విరుద్ధంగా ఉంటున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాల ను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లో నిర్బంధ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు పట్టుబడిన విదేశీయులు, దేశ బహిష్కరణకు గురైన వారు, జైలు నుంచి విడుదలై.. తమ తమ దేశాలకు వెళ్లేందుకు ఎదురు చూస్తున్న విదేశీ ఖైదీలను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర హోం శాఖ లేఖలు రాసింది. మొత్తంగా బెంగాల్లో ఏరివేత కారణంగా బీహార్, అసోం తదితర రాష్ట్రాల్లో వారు షెల్టర్ పొందకుండా చూడాలి. అక్కడి ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలి. అలాగే హైదరాబాద్‌లో తిష్టవేసిన రోహిగ్యాలను కూడా పట్టుకని పంపించాలి.

## కొచ్చిన్ మినరల్స్ లిమిటెడ్ కేసు

**• మాజీ సిఎం పినరయ్ నివాసాలపై ఇడి దాడులు**



**తిరువనంతపురం,మే27:** కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు దిగింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ కేసులో భాగంగా సోదాలు చేపట్టింది. మాజీ సీఎం నివాసంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. రూ. 1.72 కోట్ల ఈ మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీ 2018–2019 మధ్యకాలంలో మాజీ సీఎం విజయన్ కుమార్తె టి. వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి ఎలాంటి సేవలు అందించలేదు. అయినప్పటికీ సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి రూ. 1.72 కోట్లు అక్రమంగా చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, 2024లో ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కేసు దాఖలు చేసింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మంగళవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున ఈడీ అధికారులు తిరువనంతపురం లోని పినరయి విజయన్ అద్దె నివాసం, కన్నూర్‌లోని ఆయన కుటుంబ నివాసం, కోజికోడ్‌లోని మాజీ పర్యాటక శాఖ మంత్రి పి.ఎ. మహమ్మద్ రియాస్ నివాసంతో సహా పలుచోట్ల ఏకకాలంలో సోదాలు ప్రారంభించారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో పెద్ద సంఖ్యలో అధికారులతో, కట్టుదిట్టమైన గోప్యత మధ్య ఈ సోదాలు మొదలయ్యాయి.

## పని ప్రదేశాల్లో మహిళల రక్షణే ధ్యేయం





**- పోష్ చట్టంపై విస్తృత అవగాహన**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో ప్రత్యేక కార్యక్రమం**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మే27:** పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపుల నివారణే ధ్యేయంగా ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం షీ టీమ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్, నవభారత్ ఉమెన్ ట్రైనింగ్ సెంటర్లలో మహిళా భద్రత, చట్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..పని ప్రదేశాల్లో మహిళలకు వేధింపులు లేని సురక్షిత వాతావరణాన్ని కల్పించేందుకు 'పోష్' చట్టం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి సంస్థలోనూ వేధింపుల నివారణకు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఉండాలని, అదేవిధంగా అసంఘటిత రంగాల మహిళల కోసం 'లోకల్ కమిటీ'లు అందుబాటులో ఉంటాయని వివరించారు. మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆపద సమయంలో షీ టీమ్ నంబర్ 8712682131, సఖి హెల్ప్‌లైన్ నంబర్ 181 లను సంప్రదించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి (డిడబ్ల్యూఓ)లెనినా స్వర్ణలత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (డిడబ్ల్యూసి) సభ్యులు సుమిత్ర దేవి, అంబేద్కర్, సాదిక్ పాషా, 181 సఖి కో-ఆర్డినేటర్ రాజమణి, భరోసా కేంద్రం కో-ఆర్డినేటర్ సుమలత, ఉమెన్ హబ్ ప్రతినిధి సంతోష రూప, కార్మిక శాఖ (లేబర్) అధికారులు,షీ టీమ్ సిబ్బందిలు పాల్గొన్నారు.




## ఎబోలాకు రష్యన్ వ్యాక్సిన్

**మాస్కో,మే27:** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తిపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలాకు వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా లోని రష్యా దౌత్యకార్యాలయం ఈ మేరకు ఎక్స్‌లో ప్రకటన చేసింది. రష్యన్ శాస్త్రవేత్తలు కొత్త ఎబోలా స్ట్రెయిన్ కోసం విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్నట్లు తెలిపింది. ఇది బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని వెల్లడించింది.

## ఉంగాండా మహిళలో ఎబోలా లక్షనాలు

**బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు**

**ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స**




**బెంగళూరు,మే27:** ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు. మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔఎ÷ఎ)కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు వెలువడే అవకాశం ఉ ం ది . వ ం రో వ్వై వ్వ) భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.




# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ

రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలనం నమోదు చేశాడు. చండీగఢ్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న ఎలిమినేటర్ మ్యాచ్?లో 14ఏళ్ల రికార్డ్?ను బద్దలుకొట్టాడు. ఈ మ్యాచ్‌లో తొలి నుంచే సిక్సర్లతో విరుచుకుపడ్డ వైభవ్ 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. ఇందులో 8 సిక్స్‌లు ఉండడం విశేషం. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో సింగిల్ సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా వైభవ్ తన పేరును రికార్డుల్లోకెక్కించుకున్నాడు. ఇప్పటిదాకా ఈ సీజన్‌లో వైభవ్ 61లి సిక్స్‌లు బాదాడు. దీంతో మాజీ క్రికెటర్ క్రిస్ గేల్ రికార్డ్ తుడిచిపెట్టుకుపోయింది. అతడు 2012 ఎడిషన్‌లో 59 సిక్స్‌లు కొట్టాడు. ప్రస్తుత సీజన్‌లో వైభవ్ ఆ రికార్డును బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్ సృష్టించాడు. ఇదే మ్యాచ్‌లో క్రిస్ గేల్ పేరిట ఉన్న మరో రికార్డ్‌ను కూడా వైభవ్ బ్రేక్ చేసేలా కనిపించాడు. హాఫ్ సెంచరీ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు ఎడాపెడా ఫోర్లు, సిక్స్‌లు బాదేశాడు. 28 బంతుల్లోనే 97 పరుగులు చేశాడు. దీంతో గేల్ పేరిట ఉన్న ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ (30 బంతుల్లో) రికార్డ్‌ను బ్రేక్ చేస్తాడని అనుకున్నారంతా. వైభవ్ ఊపు చూస్తే చేసేలాగే కనిపించాడు. కానీ ప్రఫుల్ హింగే వేసిన ఓ చక్కటి బంతికి భారీ షాట్ ఆడబోయి ఫీల్డర్‌కు చిక్కాడు. దీంతో 97 వ్యక్తిగత స్కోర్ వద్ద వైభవ్ పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 12 సిక్స్‌లు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 334.48 కావడం మరో విశేషం. రాజస్థాన్ ఇన్నింగ్స్ విషయానికొస్తే, తొలుత ధారాళంగా పరుగులిచ్చినా డెత్ ఓవర్లలో సన్‌రైజర్స్ కట్టుదిట్టంగా బంతులేసింది. చివరి నాలుగు ఓవర్లలో 36 రన్స్ మాత్రమే ఇచ్చారు. ఇక 20 ఓవర్లలో రాజస్థాన్ 8వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. వైభవ్ (97)తోపాటు ధ్రువ్ జురెల్ (50) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. రియాన్ పరాగ్ (26 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో ప్రఫుల్ హింగే 3, శివాంగ్ కుమార్, నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ మలింగ తలో వికెట్ పడగొట్టారు.

# సీఎస్కే కోచ్‌గా ఎంఎస్ ధోనీ




సీఎస్కేను 5 సార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిపిన లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ భవిష్యత్తుపై ఆ జట్టు సీఈవో కాశీ విశ్వనాథన్ సంచలన ప్రకటన చేశారు. మోకాలి గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 సీజన్లో ఒక్క మ్యాచ్‌లో కూడా స్టేడియంలోకి దిగలేకపోయాడు. దీంతో ధోనీ ఐపీఎల్ కెరీర్ ముగిసిపోయిందనే చర్చలు జోరందుకున్న తరుణంలో కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ.. ధోనీ జట్టులో ఏ పాత్రలో ఉండాలనుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది పూర్తిగా ధోనీ వ్యక్తిగత నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు.ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. ధోనీ సీఎస్కే జట్టులోనే శాశ్వతంగా కొనసాగాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. "ధోనీ సీఎస్కేలో ఏ పాత్రలో ఉన్నా మేము సంతోషిస్తాం. ధోనీ ఆటగాడిగా ఉంటాడా, కోచ్‌గా మారతాడా లేదా మెంటార్‌గా సేవలందిస్తాడా అనేది పూర్తిగా ఆయన ఇష్టం. సీఎస్కేకు సంబంధించిన ఏ నిర్ణయమైనా ధోనీ అభిప్రాయం పైనే ఆధారపడి ఉంటుంది" అని సీఈఓ పేర్కొన్నారు. ధోనీ అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించనప్పటికీ.. వచ్చే సీజన్ నాటికి ఎంఎస్ ధోనీ సీఎస్కే మేనేజ్‌మెంట్‌లో కీలక బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందనే ఊహాగానాలకు ఈ కామెంట్స్ మరింత బలాన్ని చేకూర్చాయి.ధోనీ తర్వాత సీఎస్కే సారథ్య బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీపై వస్తున్న విమర్శలకు కాశీ విశ్వనాథన్ అడ్డుకట్ట వేశారు. "రుతురాజ్ దాదాపు మూడు, నాలుగు ఏళ్ల పాటు ధోనీని చాలా దగ్గరగా గమనించిన తర్వాతే కెప్టెన్సీని అందుకున్నాడు. ఎంఎస్ ధోనీ, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లు రుతురాజ్‌ను ఎంతో ప్రశాంతంగా ఉండే కెప్టెన్‌గా తీర్చిదిద్దారు. రాబోయే రోజుల్లో సీఎస్కేలోకి వచ్చే యువ క్రికెటర్లలో కూడా రుతురాజ్ ఇదే నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాడనే పూర్తి నమ్మకం మాకుంది" అని ఆయన వెల్లడించారు.ఈ ఐపీఎల్ 2026 సీజన్‌లో సీఎస్కే ప్రదర్శన అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ధోనీ మైదానంలో లేకపోవడం జట్టుపై స్పష్టమైన ప్రభావాన్ని చూపింది. లీగ్ దశలో ఆడిన 14 మ్యాచ్‌లలో సీఎస్కే కేవలం 6 మ్యాచ్‌లలో మాత్రమే విజయం సాధించి, 12 పాయింట్లతో పట్టికలో 8వ స్థానానికి పరిమితమై ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. సీజన్ మధ్యలో జట్టు పుంజుకోవడానికి ప్రయత్నించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో లీగ్ దశలోనే సీఎస్కే ప్రయాణం ముగిసింది.

# వరుసగా రెండో సీజన్‌లో ఫైనల్లోకి ఆర్సీబీ..





డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అద్భుతం చేసింది. ఈ సీజన్ లో తొలిసారి ప్లే ఆఫ్స్ కు చేరిన జట్టుగా నిలిచిన ఆర్సీబీ.. తన రికార్డును నిలబెట్టుకుంటూ, ఫైనల్లోకి కూడా ప్రవేశించింది. ధర్మశాలలో మంగళవారం జరిగిన క్వాలిఫయర్ -1లో మాజీ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ పై 92 పరుగులతో ఘన విజయం సాధించి, వరుసగా రెండోసారి ఫైనల్లోకి ప్రవేశించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఆర్సీబీ 5 వికెట్లు 254 పరుగుల భారీ స్కోరు సాధించింది. క్వాలిఫయర్ మ్యాచ్ లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. రజత్ పతిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 93 నాటౌట్, 5 ఫోర్లు, 9 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. జాసన్ హోల్డర్, కగిసో రబాడ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం చేజింగ్ లో 19.3 ఓవర్లలో గుజరాత్ కేవలం 162 పరుగులకే ఆలౌటైంది. ఫినిషర్ రాహుల్ తెవాటియా సూపర్బ్ ఫిఫ్టీ (43 బంతుల్లో 68, 8 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, ఒంటరి పోరాటం చేశాడు బౌలర్లలో జేకబ్ డఫీ మూడు వికెట్లతో రాణించాడు. ఈ విజయంతో ఆర్సీబీ ఫైనల్ కు వెళ్లగా, జీటీ, క్వాలిఫయర్ 2కి పడిపోయింది. బుధవారం సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. ఈ మ్యాచ్ విజేతతో జీటీ తలపడుతుంది. ఇందులో గెలిచిన జట్టుతో ఫైనల్లో ఆర్సీబీ తలపడనుంది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన గుజరాత్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగలింది. మూడు ఫోర్లు కొట్టి జోరు చూపించిన, ఆరెంజ్ క్యాప్ హోల్డర్, ఓపెనర్ సాయి సుదర్శన్ (14) ఆరంభంలోనే హిట్ వికెట్ గా ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులో అసౌకర్యంగా కదిలిన కెప్టెన్ శుభమాన్ గిల్ (2)ను భువనేశ్వర్ కుమార్ బౌల్డ్ చేశాడు. ఈ దశలో జోస్ బట్లర్ (11 బంతుల్లో 29, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ఎదురుదాడికి దిగడంతో జీటీ స్కోరు బోర్డు కాస్త పరుగులెత్తింది. తను రెండు కళ్లు చెదిరే సిక్సర్లు బాదాడు. అయితే కాసేపటికే తనను జోష్ హేజిల్ వుడ్ పెవిలియన్ కు పంపాడు. తర్వాతి ఓవర్లోనే నిశాంత్ సింధు (5) కూడా ఔట్ కావడంతో జీటీ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇక పవర్ ప్లేలో 51 పరుగులు సాధించి, టార్గెట్ కు చాలా దూరంగా జీటి ఇన్నింగ్స్ సాగింది. ఆ తర్వాత కూడా వరుస విరామాల్లో వికెట్లను జీటీ కోల్పోయింది. వాషింగ్టన్ సుందర్ (8), జాసన్ హోల్డర్ డకౌట్ అవడంతో జీటీ కోలుకోలేక పోయింది. మరోవైపు వరుసగా వికెట్లు పడుతున్నా, తెవాటియా.. ఎదురు దాడికి దిగాడు. ఎనిమిది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రెచ్చిపోయాడు. తొమ్మిదో వికెట్ కు మహ్మద్ సిరాజ్ (5) తో కలిసి 68 పరుగులు జోడించాడు. ఇందులో సింహభాగం పరుగులను తెవాటియానే సాధించాడు. ఈ క్రమంలో 33 బంతుల్లో అర్ధ సెంచరీని తెవాటియా పూర్తి చేసుకున్నాడు. కాసేపటికే తను ఔట్ కావడంతో జీటీ ఇన్నింగ్స్ ముగిసింది. ఓవరాల్ గా డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగి, ఆర్సీబీ వరుసగా రెండోసారి ఫైనల్లోకి దూసుకు పోవడంపై ఆ జట్టు ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అనవసర నిర్ణయమే గుజరాత్ కొంపముంచింది

● టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్




గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు టీమ్ మేనేజ్‌మెంట్‌పై టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విమర్శలు గుప్పించాడు. వారు తీసుకున్న పనికిమాలిన నిర్ణయమే గుజరాత్ టైటాన్స్ విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో జరిగిన క్వాలిఫయర్-1లో సమష్టిగా విఫలమైన గుజరాత్ టైటాన్స్ 92 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది.ఈ భారీ విజయంతో ఆర్‌సీబీ ఫైనల్‌కు దూసుకెళ్లగా.. గుజరాత్ టైటాన్స్‌కు క్వాలిఫయర్-2 ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. కీలకమైన క్వాలిఫయర్-1లో కుల్వంత్ ఖేజ్రోలియాను ఎందుకు ఆడించారో తనకు అర్థం కావడం లేదన్నాడు. అతను ఒకే ఓవర్‌లో 28 పరుగులు ఇచ్చాడని, అది మ్యాచ్ మూమెంటమ్‌ను మార్చేసిందని అభిప్రాయపడ్డాడు. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ తీసుకున్న నిర్ణయాలు, బౌలింగ్ మార్పులు కూడా సరిగ్గా లేవని విమర్శించాడు.'రషీద్ ఖాన్‌కు ఈ సీజన్ అంత బాగా సాగలేదు. ఐపీఎల్ 2026 సీజన్ మొత్తం స్పిన్నర్లకు అంత గొప్పగా ఏమీ లేదు. కానీ మిగతా స్పిన్నర్లతో పోలిస్తే రషీద్ ఖాన్‌కు ఇది కాస్త మెరుగైన సీజన్ అని చెప్పవచ్చు. అయితే, ఏడో ఓవర్ లోనే రషీద్‌ను బౌలింగ్‌కు దించకుండా శుభ్‌మన్ గిల్ ఒక మంచి అవకాశాన్ని చేజార్చుకున్నాడనేది నా వ్యక్తిగత అభిప్రాయం. ఈ ఐపీఎల్‌లో శుభ్‌మన్ గిల్ అత్యుత్తమ కెప్టెన్లలో ఒకడిగా కాకపోయినా.. మెరుగైన కెప్టెన్లలో ఒకడిగా రాణించాడు. ముఖ్యంగా అతను తన బ్యాటింగ్ శైలిని మార్చుకున్న విధానానికి నేను హాట్సాఫ్ చెప్తాను. అయితే వారి జట్టులో కొన్ని బలహీనతలు, లోపాలు ఉన్నాయి. వాటిని వారు హోమ్ అడ్వాంటేజ్‌ను ఉపయోగించుకుని కవర్ చేశారు.తటస్థ వేదికలో ఆర్‌సీబీ.. గుజరాత్ టైటాన్స్ లోపాలను బట్టబయలు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలవడం చాలా కీలకం. శుభ్‌మన్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. కానీ ఈరోజు వారు కుల్వంత్ ఖేజ్రోలియాను ఎందుకు ఆడించారో నాకు అస్సలు అర్థం కాలేదు. మీరు ఎవరినైనా ఆడించాలనుకుంటే, వారి బౌలింగ్‌లో ఏదైనా మిస్టరీ ఉండాలి. అతనేమీ మిస్టరీ స్పిన్నర్ లేదా మిస్టరీ బౌలర్ కాదు. ఇప్పటికే కొన్ని మ్యాచ్‌లు ఆడాడు. 15వ ఓవర్‌లో ఏకంగా 28 పరుగులు వచ్చాయి. అది ఆటను పూర్తిగా మార్చేసింది.'అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ 255 పరుగుల భారీ లక్ష్యాన్నినిర్దేశించగా.. గుజరాత్ టైటాన్స్ 162 పరుగులకే కుప్పకూలింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగే ఎలిమినేటర్ విజేతతో గుజరాత్ టైటాన్స్ క్వాలిఫయర్-2 ఆడనుంది.





# పాటిదార్‌పై అంబటి రాయుడు ప్రశంసల జల్లు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్‌పై టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. గత నాలుగేళ్లలో ఊహించని రీతిలో రజత్ పాటిదార్ మెరుగయ్యాడని కొనియాడాడు. మరే ఆటగాడు కూడా ఈ స్థాయిలో ఇంప్రూవ్ కాలేదని కితాబిచ్చాడు. భవిష్యత్తులో టీమిండియా తరఫున కూడా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడుతాడని జోస్యం చెప్పాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో మంగళవారం జరిగిన క్వాలిఫయర్-1లో రజత్ పాటిదార్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. అతని విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆర్‌సీబీ 92 పరుగులతో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది.ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫో షోలో ఈ మ్యాచ్ గురించి అంబటి రాయుడు మాట్లాడాడు. 'రజత్ పాటిదార్ అసాధారణమైన ఇన్నింగ్స్ ఆడాడు. పిచ్‌ను అర్థం చేసుకోవడానికి ఆరంభంలో కాస్త సమయం తీసుకున్నాడు. ఆ తర్వాత తనదైన షాట్లతో చెలరేగాడు. ఆ షాట్లలోని ప్రత్యేకత ఏంటంటే.. ఇదే ఆటగాడు 2022 ప్లేఆఫ్స్‌లో కూడా సెంచరీ కొట్టాడు. అప్పట్లో అతను బ్యాట్ ఫేస్ క్లోజ్ చేసి.. ఎక్కువగా ఆన్‌సైడ్ ఆడేవాడు. కానీ ఇప్పుడు టెక్నికల్ పరంగా చూస్తే అతను తన బ్యాట్ ఫేస్‌ను ఓపెన్ చేసి ఆడుతున్నాడు. అతని బ్యాట్ స్పీడ్ కూడా మెరుగైంది. గత నాలుగేళ్లలో ఏ ఆటగాడు కూడా ఈ స్థాయిలో ఇంప్రూవ్ అవ్వడం నేను చూడలేదు. గతేడాదితో పోల్చి చూసినా కూడా.. చాలా మెరుగయ్యాడు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లను అద్భుతంగా ఎదుర్కొంటున్నాడు.

# మహేష్ బాబు నా ఫేవరేట్ తెలుగు హీరో

● సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు తన ఫేవరేట్ తెలుగు క్రికెటర్ అని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. తాను చాలా తక్కువగా సినిమాలు చూస్తానని, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడే సమయంలో తెలుగు సినిమాల గురించి సహచర ఆటగాళ్లతో చర్చిస్తానని చెప్పుకొచ్చాడు.ప్రస్తుతం ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా ప్యాట్ కమిన్స్ సత్తా చాటుతున్నాడు. వెన్ను గాయంతో ఫస్టాఫ్ సీజన్ మ్యాచ్‌లకు దూరమైన కమిన్స్.. సెకండాఫ్ సీజన్ మ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చాడు. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్వితీయమైన ప్రదర్శనతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. రెండో టైటిల్ గెలవడంపై కన్నేసింది.ఐపీఎల్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు ప్యాట్ కమిన్స్ తెలుగు సినిమాలు, హీరోల గురించి మాట్లాడాడు. సినిమాల డైలాగ్స్ కూడా చెప్పాడు. సూపర్ స్టార్ మహేష్ బాబును కూడా ప్రత్యేకంగా కలుసుకున్న కమిన్స్.. అందుకు సంబంధించి ఫొటోను సోషల్ మీడియా వేదికగా పంచుకొని తన అభిమానాన్ని చాటుకున్నాడు.ఐపీఎల్ యాడ్ షూటింగ్స్ సమయంలో మహేష్ బాబుతో కమిన్స్ భేటి అయ్యాడు. ఆ సమయంలో మహేష్ బాబుతో దిగిన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. 'ప్రిన్స్ ఆఫ్ టాలీవుడ్‌తో మధ్యాహ్న సమయాన్ని సరదాగా గడిపాను'అని క్యాప్షన్ ఇచ్చాడు. మహేష్ బాబు కూడా తాను కమిన్స్‌కు పెద్ద అభిమానినని బదులిచ్చాడు.స్టార్ స్పోర్ట్స్ తెలుగు, ప్రమోషనల్ వీడియోల్లో ప్యాట్ కమిన్స్ టాలీవుడ్ టాప్ హీరోల ఐకానిక్ డైలాగ్స్ చెప్పి తెలుగు అభిమానులను ఫిదా చేశాడు. 'ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను' అనే మహేష్ బాబు (పోకిరి) డైలాగ్‌ను కమిన్స్ ఎంతో స్టైలిష్‌గా చెప్పాడు. అల్లు అర్జున్ పుష్ప సినిమాలోని 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైరూ'అంటూ పుష్ప మేనరిజం చేసి చూపించాడు. పవన్ కళ్యాణ్ సిగ్నేచర్ మేనరిజం (గడ్డం కింద చేయి తిప్పడం) కూడా చేసి నెటిజన్లను ఆకట్టుకున్నాడు. బుధవారం న్యూఛండీఘర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి క్వాలిఫయర్-2కు అర్హత సాధించాలనే పట్టుదలతో ఉంది. పాయింట్స్ టేబుల్‌లో టాప్-2లో నిలిచిన ఆర్‌సీబీ, గుజరాత్ టైటాన్స్‌తో సమంగా 18 పాయింట్స్ సాధించినా.. పేలవ రన్‌రేట్ కారణంగా సన్‌రైజర్స్ మూడో స్థానానికి పరిమితమైంది. అయితే 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలిసారి టైటిల్ గెలిచినప్పుడు కూడా మూడో స్థానంలోనే నిలిచింది. అప్పుడు ఫైనల్లో ఆర్‌సీబీని ఓడించి టైటిల్ గెలిచింది.




# సమ్మర్ హాలిడేస్ టీజర్ విడుదల

ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'తో అందరికీ చేరువయ్యాడు నటుడు రోహన్. ఈ సమ్మర్‌లో మరోసారి నవ్వులు పంచేందుకు వచ్చేశాడు. రోహన్, అరుణ్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ నాయన్ తెరకెక్కిస్తున్నారు. జయసుధ, వాసుకీ ఆనంద్, రాజీవ్ కనకాల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం పంచుకుంది.

# కమల్‌హాసన్‌ను కలిసిన భాగ్యశ్రీ భోర్సే

కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్‌హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. 'ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుందని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.





# ట్రోలర్స్‌ను పెద్దగా పట్టించుకోను

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్ర బృందం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌తో బిజీగా ఉండగా, ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్లలో రామ్ చరణ్ మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. కొన్ని సందర్భాల్లో పేర్లు మర్చిపోవడం, బెంగళూరు ఈవెంట్‌లో కొద్దిగా కన్నడలో మాట్లాడటం వంటి అంశాలపై కొందరు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో అప్పలసూరి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న జగపతి బాబు తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌పై జరుగుతున్న ట్రోలింగ్‌తో పాటు తనపై గతంలో వచ్చిన విమర్శలపైనా స్పందించారు. ట్రోలింగ్ చేసే వాళ్ల గురించి నేను పెద్దగా పట్టించుకోను. పనిలేని వాళ్లు ఎవ్వరినైనా కిందకి లాగాలనే ఉద్దేశంతో ఇలాంటి పనులు చేస్తుంటారు. చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు, ఎన్ని గాయాలు అయ్యాయి, ఎంత శ్రమించాడు అనే విషయాలను పక్కనపెట్టి చిన్న విషయాలను పట్టుకుని పెద్దదిగా చేస్తున్నారని అన్నారు. అలాగే ఒక పెద్ద సినిమా ప్రమోషన్స్ సమయంలో హీరోలపై ఎంత ఒత్తిడి ఉంటుందో కూడా ఆయన వివరించారు. ఒకవైపు డబ్బింగ్ పనులు, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్, సెన్సార్, థియేటర్ల వ్యవహారాలు.. ఇలా ఎన్నో బాధ్యతలు ఒకేసారి ఉంటాయి. ఆ ఒత్తిడిలో చిన్న చిన్న విషయాలు మర్చిపోవడం సహజం. నేను కూడా చాలా సందర్భాల్లో మర్చిపోతాను. అలాంటివాటిని పట్టుకుని ట్రోల్ చేయడం సరికాదు అని వ్యాఖ్యానించారు. ఇక తనపై గతంలో వచ్చిన ట్రోలింగ్‌పై కూడా ఆయన స్పందించారు. ఒక సీన్ కోసం నేను 70 లేదా 80 టేక్స్ తీసుకున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కానీ అందులో ఎలాంటి నిజం లేదు. ఎక్కువలో ఎక్కువ మూడు టేక్స్ తీసుకుని ఉంటాను. పూర్తిగా ఫేక్ సమాచారంతో ట్రోలింగ్ చేశారని స్పష్టం చేశారు.

## చిరంజీవి జోక్యంతో 'పర్సంటేజీ' నిర్ణయం వాయిదా..

# రెంటల్ విధానంలోనే 'పెద్ది' సినిమా!



మెగాస్టార్ చిరంజీవితో ఎగ్జిబిటర్ల తాజా సమావేశం అనంతరం వివాదం ఓ కొలిక్కి వచ్చింది. తెలంగాణ ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య గత కొంతకాలంగా పర్సంటేజీ వివాదం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. పెద్ది చిత్రం నుంచి పర్సంటేజీ విధానం అమలు కావాల్సిందేనని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవితో తెలంగాణ ఎగ్జిబిటర్లు ఈరోజు సమావేశమయ్యారు. ఆయన జోక్యంతో పర్సంటేజీ విధానం నిర్ణయం వాయిదాపడింది.దీంతో జూన్ 4వ తేదీన విడుదల కానున్న పెద్ది చిత్రంను రెంటల్ విధానంలోనే ప్రదర్శించాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. జూన్ 30వ తేదీ తర్వాత విడుదలయ్యే చిత్రాలకు పర్సంటేజీ విధానం వర్తింపజేస్తామని వారు తెలిపారు. తెలంగాణ ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. ఫిల్మ్ ఛాంబర్ కమిటీ నివేదిక మేరకు ముందుకు సాగాలని సూచించారు.




# ప్రతి భాషను గౌరవిస్తా

టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల ఇండస్ట్రీలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే తన అద్భుతమైన డాన్స్, చలాకీతనంతో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినప్పటికీ, ఈ అమ్మడికి టాలీవుడ్‌తో పాటు ఇతర పరిశ్రమల్లోనూ వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ 'ఐ-55' ప్రాజెక్ట్‌తో పాటు, బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది.భాషా భేదాలు లేకుండా ఇండియన్ సినిమాలో దూసుకుపోతున్న శ్రీలీల... తాజాగా భాష, సంస్కృతిపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయడంపై ఆమె మాట్లాడుతూ.. "నేను ప్రతి భాషను ఎంతో గౌరవిస్తాను. ప్రస్తుతం నాలుగు, ఐదు భాషల్లో ప్రాజెక్టులు చేస్తున్నాను. నేను ఏ కొత్త ప్రాంతానికి వెళ్లినా, స్టేజ్ పైన ఉన్నంతసేపూ అక్కడి స్థానిక భాషలోనే మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. ఆ ప్రాంత ప్రజలకు, వారి సంస్కృతికి నేను ఇచ్చే కనీస గౌరవం అది" అని స్పష్టం చేసింది.పబ్లిక్ ఈవెంట్స్‌లో స్థానిక భాషలో మాట్లాడటం వల్ల ప్రేక్షకులకు, సెలబ్రిటీలకు మధ్య ఉన్న దూరం తగ్గి, ఒక మంచి అనుబంధం ఏర్పడుతుందని శ్రీలీల అభిప్రాయపడింది. ఇది కేవలం సినిమా పబ్లిసిటీ కోసం చేసే పని కాదని, మనకు గుర్తింపునిచ్చిన ఆయా ప్రాంతాల ఐడెంటిటీని గౌరవించడమేనని తెలిపింది.

# చిరంజీవిపై అసత్య ప్రచారం....

## యూట్యూబ్ ఛానెల్ పై కేసు నమోదు



మెగాస్టార్ చిరంజీవి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా , ఆయన ఆరోగ్యం తప్పుడు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానెల్ పై పోలీసుల కేసు నమోదు చేశారు. చిరంజీవి ఆరోగ్యంపై అసత్యం ప్రచారం చేయడంతో మార్ఫింగ్ వీడియోను పోలీసులు గుర్తించారు. ఆ వీడియోలను ఓ యూట్యూబ్ ఛానెల్ విస్తృతంగా ప్రచారం చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు. యూట్యూబ్ ఛానెల్ అప్ లోడ్ చేసిన వివాదాస్పద కంటెంట్ కు సంబంధించిన వీడియో లింకులు, స్క్రీన్ షాట్లను న్యాయవాది రామకృష్ణ మిర్యాల పోలీసులకు అందజేశారు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై ముఖ్యంగా ఆరోగ్యంపై తప్పుడు వార్తలు ప్రసారం చేయడం చట్టవిరుద్ధమని ఫిర్యాదులో న్యాయవాది వివరించారు. పోలీసులు యూట్యూబ్ ఛానెల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# 'పుష్ప' అవకాశం నాకూ షాకే..

## ఆ పాత్ర నా జీవితాన్నే మార్చేసింది: సునీల్

కమెడియన్‌గా కెరీర్ ప్రారంభించి, హీరోగా, విలన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సునీల్, 'పుష్ప' చిత్రంలో మంగళం శ్రీను పాత్రకు ఎంపికవడం తనకూ ఓ షాక్ అని అన్నారు. ఈ పాత్ర తన జీవితాన్నే మార్చేసిందని, అన్ని భాషల్లోనూ అవకాశాలు తెచ్చిపెట్టిందని ఆయన తెలిపారు.తన తాజా మలయాళ చిత్రం 'కాటాలన్' తెలుగు వెర్షన్ ప్రమోషన్లో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సునీల్ ఈ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'పుష్ప'లో విలన్‌గా సుకుమార్ మిమ్మల్ని ఎలా ఊహించుకున్నారని అడగ్గా.. "లాక్‌డౌన్ సమయంలో నేను కామెడీ పాత్రలు కాకుండా వేరేవి చేస్తున్నానని సుకుమార్‌కు చెప్పాను. రెండు రోజులకే ఆయన ఫోన్ చేసి 'పుష్ప'లో పూర్తిస్థాయి విలన్ పాత్ర ఉంది, కానీ కామెడీ చేయకూడదు, శరీరం కూడా కదపకుండా హావభావాలు పలికించాలని చెప్పారు," అని సునీల్ వివరించారు.లుక్ టెస్ట్ కోసం పంపిన కాస్ట్యూమ్స్‌తో రకరకాలుగా ఫోటోలు తీసి పంపించానని, అవి నచ్చడంతో ఆ పాత్రకు ఎంపికయ్యానని గుర్తుచేసుకున్నారు. షూటింగ్ జరిగినన్ని రోజులు పాత్ర కోసం నుదుటిపై షేవ్ చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు.సునీల్ 'మారి' అనే కీలక పాత్రలో నటించిన 'కాటాలన్' చిత్రం మే 28న తెలుగులో విడుదల కానుంది. ఏనుగు దంతాల అక్రమ రవాణా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రానికి పాల్ జార్జ్ దర్శకుడు. ఇందులో ఆంటోనీ వర్గీస్, కబీర్ దుహాన్ సింగ్, దుషారా విజయన్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.